క్లుప్తంగా

బాధిత కుటుంబాలకు పరామర్శ

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాయిని భరత్ నాయ నమ్మ నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆదివారం రైతు విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

చెన్నారావుపేట: మండల కేంద్రానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య ఇటీవల కంటి చూపుతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్నాడు. కాగా బీజేపీ రాష్ట్ర నాయకులు మదన్‌మోహన్‌రావు ఆదివారం మల్లయ్యను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు నూకల కృష్ణయాదవ్, గంగిడి మానిక్‌రెడ్డి, హంస రామకృష్ణ, కీసరి సాంబరాజు, అమ్రునాయక్‌లు ఉన్నారు.

చెక్కు అందజేత



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని 1వ వార్డుకు చెందిన తంగెళ్లపల్లి శంకరాచారి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు అతని ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా రూ.లక్ష సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. దీంతో స్థానిక కౌన్సిలర్ దేవోజు తిరుమలసదానందం బాధిత కుటుంబ సభ్యులకు ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు కొల్లాపురం రాజేష్, పట్టణ ప్రచార కార్యదర్శి ఎండి.అఫ్జల్‌పాషా, వార్డు యూత్ అధ్యక్షుడు కుసుంబ నిరంజన్, వార్డు ఉపాధ్యక్షుడు కోడెం శ్రీనివాస్, పట్టణ ఎస్సీ సెల్ కోశాధికారి ఎర్రం మధు, వార్డు కార్యదర్శి కొల రమేష్, ప్రచార కార్యదర్శి దెంచనాధుల సతీష్, వార్డు కోశాధికారి మెడపెల్లి సతీష్, దేవోజు హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



సంగెం : మండలంలోని గవిచర్లకు చెందిన పెద్దపల్లి శ్రీనివాస్‌కు అనారోగ్యం బాధపడుతూ ఆస్పత్రిలో చేరారు. ఆపరేషన్ ఖర్చులకు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చొరవతో రూ.1.50లక్షల ఎల్‌ఓసీ చెక్కును ఆదివారం బాధితుడికి జెడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి అందజేశారు.

విరాళాల సేకరణ



ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో భూనీల సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గ్రామాల్లో విరాళాల సేకరణ చేపట్టగా దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేస్తున్నారు. కార్యక్రమంలో కమిటీ బాధ్యులు డాక్టర్ వెంకటనారాయణ, ఎలంశెట్టి ప్రసాద్, చెడిపాక ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

రేపు రేషన్ డీలర్ల గౌరవ వేతన సాధన సభ



రాయపర్తి : రాష్ట్ర రేషన్ డీలర్ల పిలుపు మేరకు ఈ నెల 25న హనుమకొండలో నిర్వహించే రేషన్ డీలర్ల గౌరవ వేతన సాధన సభను విజయవంతం చేయాలని మండల రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎనగందుల ఉపేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మండలానికి చెందిన రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించిన సమస్యలు పరిష్కరించకుండా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారన్నారు. కార్యక్రమంలో తాటికాయల భాస్కర్, గద్దం యాకాంతం, నాగపురి యశోద, సోమయ్య, లింగ్యా నాయక్, పీర్యా, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భూమిపై అనవసర రాద్ధాంతం

పరకాల : పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులోని సర్వే నంబర్ 609లో తాము కొనుగోలు చేసిన 1.13 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునేందుకు ప్రయత్నిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని పరకాల వతన్‌దార్, సేత్‌సంధి, నీరడి సంఘం (రెవెన్యూ ఉద్యోగులు) అధ్యక్షుడు దేవు వెంకటయ్య తెలిపారు.



ఖానాపురంలో కూలిన చెట్టు



నెక్కొండ: మార్కెట్‌లో వర్షానికి తడిసిన మక్కలు



చెన్నారావుపేటలో రోడ్డుపై పడిన చెట్టు



చెన్నారావుపేట: బోజేర్వు ఇళ్లలోకి చేరిన నీరు

అకాల వర్షం.. అపార నష్టం

- ఈదురు గాలులతో రాళ్ల వర్షం
- అన్నదాతలు ఆగమాగం
- విరిగిన చెట్లు.. విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నారావుపేట : ఈదురుగాలులతో కూడిన రాళ్ల వానతో రైతులు ఆగమయ్యారు. చేతికొచ్చిన వరి, మొక్కజొన్న పంటలు తడిసిపోయాయి. ఆదివారం మండలంలోని గ్రామాలలో వడగళ్ల వానతో చేతికొచ్చిన వరి పంట నేలవాలింది. కోత దశలో ఉన్న వరి గింజలు, తోటలోని మామిడి కాయాలు రాలాయి. రోడ్లపై చెట్లు కూలాయి.

డ్రెయినేజీలు లేక ఇళ్లలోకి వరద

ఇటీవల బోజేర్వు గ్రామంలో సీసీరోడ్లను నిర్మించారు. కానీ డ్రెయినేజీలు లేకపోవడంతో ఆదివారం కురిసిన వర్షానికి వరద ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారుగా 10స్తంభాలు విరిగిపడటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పునరుద్ధరణ కోసం విద్యుత్ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మండలంలో వడగళ్ల వాన

ఖానాపురం : అకాల వర్షం రైతులకు నష్టాన్ని మిగులుస్తుంది.. ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో మండలంలోని పలు గ్రామాల శివారులో పంటలు నేలమట్టమయ్యాయి. పాకాల ఆయకట్టు పరిధిలో వరి పంట అధికంగా సాగు కావడంతో ఇటీవల కురిసిన వడగళ్లతో భారీగా నష్టపోయారు. మిగిలిన కొంత మేర పంటలను రైతులు కాపాడుకోగా మళ్లీ కురుస్తున్న వర్షాలతో నేలపాలవుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వడగళ్లు సైతం కురువడంతో రోడ్లపై వెళ్తున్న ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై ఆరబెట్టుకున్న మొక్కజొన్నలను కాపాడుకోవడానికి రైతులు నానా తంటాలు పడ్డారు. ఈదురు గాలులు, వడగళ్ల వానతో చెట్లు కూలిపోయాయి.



నల్లబెల్లి: నేలవాలిన మొక్కజొన్న పంట

నేలవాలిన మొక్కజొన్న

నల్లబెల్లి : మండలంలో శనివారం రాత్రి, ఆదివారం కురిసిన ఈదురుగాలుల వర్షానికి మొక్కజొన్న పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. లెంకాలపల్లి, నందిగామ, రేలకుంట, ముచ్చింపుల, రంగాపురం, గోవిందాపూర్, కొండాపూర్, నల్లబెల్లి తదితర గ్రామాల్లో సుమారు 200 ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. అధికారులు గ్రామాల్లో పర్యటించి పంట నష్టంపై సర్వే నిర్వహించి తమకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

నెక్కొండ : మండలంలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం రైతులపాలిట శాపంగా మారింది. ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న, వరి, పసుపు పంటలు దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు.

ఆర్థికసాయం అందించండి

వర్ధన్నపేట : గాలివానతో ఇంటి పై కప్పు రేకులు ధ్వంసమైన సంఘటన మండలంలోని కట్ర్యాల గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. శనివారం రాత్రి వీచిన ఈదురు గాలితో మహ్మద్ జైతూన్ ఉంటున్న ఇంటి పై కప్పు రేకులు లేచి కింద పడి పగిలి పోయాయి. ఇంట్లో ఉన్న వస్తువులు వర్షానికి తడిచిపోగా ఆర్థిక నష్టం వాటిల్లింది. జైతూన్ భర్త ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కూలీ పనులు చేసుకుంటూ ముగ్గురు కూతుర్లను పోషిస్తుంది. ఇటీవలనే అప్పు తెచ్చి ఇల్లు నిర్మించుకోగా అకాల వర్షానికి తీవ్రనష్టం వాటిల్లిందని బాధితురాలు పేర్కొంది. అధికారులు స్పందించి ఆర్థిక సాయం అందించాలని స్థానికులు కోరారు.



చెన్నారావుపేట: తోటలో రాలిన మామిడి కాయలు



చెన్నారావుపేటలో ఇళ్లలోకి చేరిన వరద



వర్ధన్నపేట: ఎగిరిపోయిన ఇంటి పైకప్పు రేకులు



ఖానాపురం: వరిని చూపుతున్న రైతు సుబ్బారావు



చెన్నారావుపేటలో నేలవాలిన వరి

నేడు అగ్రికల్చర్ లీగల్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

వర్ధన్నపేట : వర్ధన్నపేటలోని రైతు వేదికలో నేడు (సోమవారం) అగ్రికల్చర్ లీగల్ సర్వీస్ సెంటర్ ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి రాంనర్సయ్య తెలిపారు. భూ సమస్యలు లోకల్ (మండల కేంద్రం)లో పరిష్కరించబడాలని జిల్లా జడ్జి ఆధ్వర్యంలో లీగల్ సెల్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతు వేదికలో జరిగే కార్యక్రమానికి రైతులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

28న బహిరంగ వేలం

వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల పబ్లిక్ టాయిలెట్స్‌లో రెండు గదులు, ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్ సమీపంలోని పబ్లిక్ టాయిలెట్స్‌లో రెండు గదులు, మొత్తం నాలుగు గదులు అద్దెకు ఇవ్వడానికి ఈ నెల 28న మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ గొడిశాల రవీందర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు.అన్ని గదులకు వేలం డిపాజిట్ ప్రారంభ ధర రూ.5000గా నిర్ణయించారు. వేలం పాటలో పాల్గొనాలనుకునే వారు ఈ నెల 26వ తేదీలోపు మున్సిపాలిటీ కార్యాలయంలో రూ.2000 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నెల 28 ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో వేలం పాట నిర్వహించబడునని, దరఖాస్తు ఫారం కోసం కార్యాలయ ఇన్‌చార్జ్ మేనేజర్ కిరణ్‌ను సంప్రదించాలని ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక



ఎర్రల్ల బాబు

దుగ్గొండి : కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం గిర్నిబావిలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్‌లుగా చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా మాటేటి రవి, రేవూరి వెంకటరెడ్డి, లోనె శ్రీనివాస్, కాసర్ల బాబు, ప్రధాన కార్యదర్శులుగా ఎడెల్లి శ్రీనివాసరెడ్డి, ఆవుల నర్సింహారెడ్డి, యార రవి, అంద్రు రత్నాకర్‌రెడ్డి, కార్యదర్శులుగా జిల్లెల శ్రీను, తడుక కొంరెల్లి, రొట్టె రమేష్, బొమ్మెన కుమారస్వామి, కోశాధికారిగా పెంతల రమేష్ ఎన్నికయ్యారు. కాగా 16 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.

ఈటల దిష్టిబొమ్మ దహనం



నల్లబెల్లి: ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు



నెక్కొండ: సమావేశంలో మాట్లాడుతున్న అశోక్

నల్లబెల్లి : మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం కేసీఆర్ నుంచి రూ.25కోట్లు తీసుకున్నారని నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను మండలంలోని రుద్రగూడెంలో ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైకాని కోటి, అజ్మీరా తిరుపతి, మామిండ్ల రాజిరెడ్డి, బేతి భరత్, గాదె మహేందర్, గద్దల సురేష్, ఎండీ హసిన్, నరేష్, రాజు, శ్రీను పాల్గొన్నారు.

ఆరోపణలు సరికాదు

నెక్కొండ : బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు అర్థరహితమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ విమర్శించారు. మండల కేంద్రంలో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సింగం ప్రశాంత్, జాటోత్ భిక్షునాయక్, బోడ ప్రవీణ్‌కుమార్, భూక్యా శరత్, నాయకులు బానోతు రమేష్, బట్టు సురేష్, వీరన్న, సుధాకర్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



సుధాకర్ దంపతులను సన్మానిస్తున్న బాధ్యులు

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం జెడ్పీ పాఠశాలలో 37సంవత్సరాలుగా ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహించిన గిరబోయిన సుధాకర్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, టీచర్లు, హెచ్‌ఎంలు పాల్గొని సుధాకర్ సేవలను కొనియాడారు. సుధాకర్ దంపతులను శాలువాలు,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

దాతలు ముందుకు రావాలి



ఆర్థికసాయాన్ని అందజేస్తున్న ముస్లింలు

ఖానాపురం : గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్ అన్నారు.ఈ మేరకు మండలంలోని బుధరావుపేట గ్రామంలో ముస్లిం మతపెద్దలు ఆదివారం హోంగార్డు ఎర్రయ్యకు రూ.6వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భయాందోళనకు గురికావాల్సిన అవసరం ఉండదన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో చాంద్‌పాష, సలీం, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

కాయంపేట : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి వ్యక్తిగత సహాయకుడు తునికల ప్రవీణ్ పటేల్‌ను అతడి తండ్రి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామిశెట్టి లత లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. తొలుత శ్రీనివాస్ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. తదితరులు ప్రవీణ్‌ను పరామర్శించారు.

అగ్రనేతల మెప్పు కోసమే వ్యాఖ్యలు

మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య

పరకాల : బీజేపీ అగ్రనేతల మెప్పు కోసమే హుజురాబద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ ఇనుముల రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య ధ్వజమెత్తారు. రానున్న ఎన్నికల తర్వాత ఈటల రాజేందర్ మళ్లీ బీఆర్‌ఎస్‌లోకి వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. పరకాలలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల రాజయ్య మాట్లాడారు. ఈటల రాజేందర్‌ను బీఆర్‌ఎస్ నుంచి గెంటేశారని చెప్పారు. దిక్కులేని పరిస్థితిలో బీజేపీలో చేరారని, ఈటల ఏనాటికైనా బీఆర్‌ఎస్ మనిషే అని ఆ పార్టీ జాతీయ నాయకులు అభిప్రాయపడుతున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసే బీజేపీ నేతల మెప్పు కోసం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ ఆరోపణలు చేశారని మండిపడ్డారు. ఈటల రాజేందర్ తెలంగాణ కోసం పోరాటం చేశానని చెప్పుకోవడం సరికాదన్నారు. వాస్తవానికి 11 మంది ఎంపీలుగా తాము పార్లమెంట్‌లో అదిష్టానంపై ఒత్తిడి తీసుకరావడం వల్లే పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొంది తెలంగాణ ఏర్పడిందన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికలో గెలిచానని ఈటల విర్రవీగడం సరికాదన్నారు. బీసీ నాయకుడికి పట్టం కట్టాలనే ఆలోచనతోనే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు ఈటలను గెలిపించారని తెలిపారు. మరోసారి తప్పుడు ఆరోపణలు చేసిన ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న భాను ప్రకాశ్‌రెడ్డి

ఐనవోలు : మల్లు భట్టి విక్రమార్క పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను టీపీసీసీ కార్యదర్శి భాను ప్రకాశ్‌రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా భాను ప్రకాశ్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. సీఎల్‌పీ నేత మల్లు భట్టి విక్రమార్క తలపెట్టిన పీపుల్స్ మార్చ్ యాత్ర హసన్‌పర్తి మండలంలోని ఎల్లాపూర్ నుంచి కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ వరకు పాదయాత్ర, కార్నర్ మీటింగ్ సోమవారం జరుగుతుందన్నారు. ఐనవోలు మండల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యదర్శి మార్నేని వేంకటేశ్వర్‌రావు, పోలెపల్లి బుచ్చిరెడ్డి, కూస చిరంజీవి రెడ్డి, కొత్తూరి సునీల్, గ్యాదరి భాస్కర్, ఎండీ రహీం పాషా, ఇల్లందుల ఎలిషా, బొమ్మినేని రాకేష్‌రెడ్డి, కట్కూరి బాబు, మునిపాటి రాజు, ఇల్లందుల సారయ్య, ఎలస్వామి, కుమార్, కుమారస్వామి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీని విజయవంతం చేయాలి



ఖానాపురం: సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఖానాపురం : నర్సంపేటలో నిర్వహించే బీఆర్‌ఎస్ ప్లీనరీ సభను విజయవంతం చేయాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్యలు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి 30 మంది చొప్పున తరలిరావాలన్నారు. ముందుగా గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండావిష్కరణలు చేసి, నర్సంపేట పట్టణంలోని మార్కెట్ యార్డుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు రెడ్డి నాగార్జున్‌రెడ్డి, సర్పంచ్‌లు బాషబోయిన ఐలయ్య, జర్పుల అశోక్, దాసరి రమేష్, సదర్‌లాల్, ఉపసర్పంచ్ కూస లింగమూర్తి, రామసహాయం ఉపేందర్‌రెడ్డి, మచ్చిక అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో..

నెక్కొండ : రేపు (మంగళవారం) నర్సంపేట పట్టణంలో నిర్వహించనున్న బీఆర్‌ఎస్ ప్లీనరీని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగనున్న ప్లీనరీకి మండలం నుంచి 800 మందికి తగ్గకుండా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశించారని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో చల్లా చెన్నకేశవరెడ్డి, కొమ్ము రమేష్‌యాదవ్, కొణిజేటి భిక్షపతి, నాయకులు గాదె భద్రయ్య, దేవనబోయిన వీరభద్రయ్య, బొల్లెబోయిన వీరస్వామి, పోరండ్ల శ్రీనివాస్, మాతంగి రాజు, చెరుకు లెనిన్, కందిమల్ల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్లీనరీకి 800 మంది..

దుగ్గొండి : నర్సంపేటలో ఈనెల 25న నిర్వహించే బీఆర్‌ఎస్ ప్లీనరీకి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలు 800మంది హాజరవుతారని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కాట్ల భద్రయ్య, పల్లాటి జైపాల్‌రెడ్డి, శానబోయిన రాజుకుమార్ , మహిపాల్‌రెడ్డి, తోటకూరి రాజు, బుసాని రమేష్, రజినీకర్‌రెడ్డి, కామిశెట్టి ప్రశాంత్, గీసపాక కోటి, ఆమంచ లక్ష్మణ్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : ఈ నెల 25న నర్సంపేటలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, బుర్రి తిరుపతి, సర్పంచ్ కుండె మల్లయ్య, మహ్మద్ రఫీ, మురహరి రవి, బాల్నె వెంకన్న, కేతిడి వీరారెడ్డి, జున్నూతుల రాంరెడ్డి, కంది కృష్ణ చైతన్యరెడ్డి, కొండవీటి ప్రదీప్‌కుమార్, వీరాసింగ్, గణేష్, ఐలయ్య, తదితరులు ఉన్నారు.

నల్లబెల్లిలో..

నల్లబెల్లి : బీఆర్‌ఎస్ నియోజకవర్గ ప్లీనరీని విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. సమావేశంలో కొత్తపల్లి కోటిలింగాచారి, నాయకులు బానోత్ హరినాథ్ సింగ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మామిండ్ల మోహన్ రెడ్డి, ఇంగ్లే శివాజీ, విడియాల ప్రభాకర్ రావు, గన్నెబోయిన చేరాలు, మామిండ్ల మోహన్ రెడ్డి, ఊరటి అమరేందర్, కంది కొండ రాములు తదితరులు పాల్గొన్నారు.



సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ : 9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
పి.చంద్రశేఖర్ (A.C.O): 8074606274